**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది : 12.05.2024** **సమయం : 1905 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.రేపు జరిగే లోక్ సభ ఎన్నికల నాలుగో విడత పోలింగ్ కి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 96 లోక్ సభ స్థానాలకు రేపు పోలింగ్ జరగనుంది.**

**2.గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పోలిస్తే తమ పాలనలో ఎస్టీ వర్గాల వారికి కేటాయించిన బడ్జెట్ అనేక రెట్లు పెరిగిందని, ప్రధానమంత్రి బీజేపీ సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ చెప్పారు.**

**3.ఇండోనేషియా ఆఫ్ఘనిస్తాన్, బ్రెజిల్ దేశాలలో వచ్చిన ఆకస్మిక వరదల్లో సుమారు 500 మందికి పైగా మరణించారు.**

**4.ఐపీఎల్ క్రికెట్ లో ఇంకొద్దిసేపట్లో బెంగళూరులో జరిగే మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడుతుంది.**

REVISED FOURTH PHASE POLLING: రేపు జరిగే లోక్ సభ ఎన్నికల నాలుగో విడత పోలింగ్ కి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొమ్మిది రాష్ట్రాలు, ఒక

కేంద్ర పాలిత ప్రాంతంలోని 96 లోక్ సభ స్థానాలకు రేపు పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి 25 స్థానాలు, తెలంగాణ 17, ఉత్తర్ ప్రదేశ్ 13, మహారాష్ట్ర 11, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్లో 8 చొప్పున, బీహార్ లో ఐదు, జార్ఖండ్, ఒడిషాలో నాలుగు స్థానాలు చొప్పున, జమ్మూ కాశ్మీర్లో ఒక స్థానానికి ఎన్నికలు జరుగుతాయి. 1,717 మంది అభ్యర్థులు నాలుగో దశ లోక్ సభ ఎన్నికల బరిలో ఉన్నారు. వీరిలో కేంద్ర మంత్రులు, బిజెపి నాయకులు గిరిరాజ్ సింగ్, అర్జున్ ముండా, కిషన్ రెడ్డి, సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేష్ సింగ్ యాదవ్, కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి, TMC నేత మహువా మొయిత్రా, MIM నేత అసదుద్దీన్ ఓవైసీ ఉన్నారు. లక్షా 92 వేల పోలింగ్ కేంద్రాల్లో 19 లక్షల మందికి పైగా పోలింగ్ అధికారులు విధులు నిర్వర్తిస్తారని ఆకాశవాణి విలేఖరి తెలియజేస్తున్నారు. దాదాపు 18 కోట్ల మంది ఓటర్లు ఈ విడతలో తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు.

రేపు ఉదయం 7 గంటలకు మొదలయ్యే పోలింగ్- సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాల పరిధిలోని కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయంలో మార్పులు చేసినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. రేపు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వేసవి వేడి తీవ్రంగా ఉండే అవకాశం లేదని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అయినప్పటికీ ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఎన్నికల అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. ఆంధ్రప్రదేశ్ లోని 175 అసెంబ్లీ స్థానాలకు, ఒడిషాలోని 28 అసెంబ్లీ స్థానాలకు ఇదే విడతలో పోలింగ్ జరగనుంది.

TELANGANA POLLING: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. 17 లోక్ సభ స్థానాలకు రేపు ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ జరుగుతుంది. వామపక్ష తీవ్రవాద ప్రాబల్యమున్న 5 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటల వరకు, మిగతా 106 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో సాయంత్రం 6 వరకు పోలింగ్ కొనసాగుతుంది. పోలింగ్ సిబ్బంది ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రితో తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల 809పోలింగ్ కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ శాతాన్ని పెంచే చర్యల్లో భాగంగా..మారుమూల ప్రాంతాలు, తండాల్లో ఎన్నికల సంఘం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. సుమారు 2 లక్షల 94 వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3 కోట్ల 32 లక్షల 32వేల మంది తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 525 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ 9 స్థానాల్లో, బీజేపీ 4 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 3 స్థానాల్లో గెలవగా.. ఎంఐఎం ఒక్కస్థానాన్ని నిలబెట్టుకుంది. రేపు పోలింగ్ సందర్భంగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు ప్రకటించింది. ప్రైవేట్ సంస్థలు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్ లో రేపు లోక్ సభ, శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. 25 లోక్ సభ స్థానాల్లో , 175 శాసనసభ నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని

స్థానాల్లో పోటీ చేస్తుండగా..తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం అక్కడ మూడోసారి ఎన్నికలు జరుగుతున్నాయి.
హైదరాబాద్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని స్వస్థలాలకు ఓట్లు వేసేందుకు బయలుదేరిన వారితో బస్సులు, రైళ్లు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాదు లోని మహాత్మగాంధీ బస్ స్టేషన్ ప్రయాణికులతో రద్దీగా మారింది. రెండు రాష్ట్రాల రోడ్డు రవాణా సంస్థ అదనపు బస్సులు వేసినప్పటికీ సీట్లు దొరక్క ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు బస్ ఛార్జీలను రెట్టింపు వసూలు చేస్తున్నాయి. హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఓట్లు వేసేందుకు స్వస్థలాలకు నగరంలో రహదారులు నిర్మానుష్యంగా మారాయి.

PM WEST BENGAL: గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పోలిస్తే తమ పాలనలో ఎస్టీ వర్గాల వారికి కేటాయించిన బడ్జెట్ అనేక రెట్లు పెరిగిందని, గిరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇస్తున్నామని ప్రధానమంత్రి బీజేపీ సీనియర్ నాయకుడు నరేంద్ర మోడీ చెప్పారు. పశ్చిమ బెంగాల్ లోని హుగ్లీలో పరశురాలో బిజెపి ఆరామ్ బాగ్ లోక్సభ అభ్యర్థికి మద్దతుగా బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన బెంగాల్ ఈశ్వరచంద్ర విద్యాసాగర్ పుట్టిన భూమి అని, కానీ తృణముల్ కాంగ్రెస్ పాలనలో ఈనాడు రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని అన్నారు. రాష్ట్రంలో టీచర్ల నియామక కుంభకోణం పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ప్రతిష్టను దెబ్బతీసిందని ఆయన అన్నారు. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ బెంగాల్ కి

చెందినవారు అయినప్పటికీ రాష్ట్రంలో వైద్య మౌలిక సదుపాయాలు కూడా నాశనం అయ్యాయని మోదీ వ్యాఖ్యానించారు. ఈరోజు తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నరేంద్ర మోడీ బరకపూర్, హుగ్లీ లోక్సభ నియోజకవర్గాల్లో మరో రెండు సభల్లో కూడా ప్రసంగించారు. హౌడా లో జరిగే మరొక ఎన్నికల సభలో కూడా ప్రధానమంత్రి ఈ సాయంత్రం మాట్లాడనున్నారు.

PM INTERVIEW: గత పదేళ్ళలో తమ ప్రభుత్వం పేదలను సాధికారులను చేసి వారికి అవకాశాలు సృష్టించడంపై దృష్టి కేంద్రీకరించిందని ప్రధానమంత్రి చెప్పారు. ఒక ఇంగ్లీష్ దినపత్రికకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ప్రతి పౌరుడికి సాధికారత కల్పించడం, వారు సఫలత సాధించేందుకు అవసరమైన ఉపకరణాలు అందించడమే నిజమైన ప్రగతికి సంకేతమన్న విషయాన్ని మన దేశం ప్రపంచానికి చూపిందని ఆయన అన్నారు. గత పదేళ్ళలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు వచ్చారని, మనదేశంలో నిరుద్యోగం రేటు ప్రపంచంలోనే అతి తక్కువ అని మోదీ చెప్పారు. ముద్ర రుణ సౌకర్యాన్ని ఉపయోగించుకుని కోట్లాదిమంది మొదటిసారిగా తమ వ్యాపారాలను ప్రారంభించుకున్నారని ఆయన చెప్పారు. పేదలకు సాధికారత కల్పించడం, దేశ అర్ధ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు తీసుకువచ్చి వ్యవస్థను పునర్జీవింప చేయడం అనే ద్వంద్వ లక్ష్యాలతో ప్రభుత్వం పని చేస్తోందని మోదీ చెప్పారు. రానున్న ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ వచ్చిన అనంతరం వికసిత్ భారత లక్ష్యాన్ని చేరుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కూడా మోడీ తెలియచేశారు.
EVE. INDONESIA, AFGANISTAN, BRAZIL FLOODS: ఇండోనేషియా,

అఫ్ఘనిస్తాన్, బ్రెజిల్ దేశాలలో సంభవించిన వరదల కారణంగా తీవ్ర జన నష్టం జరిగింది. ఇండోనేషియా పశ్చిమ సుమత్ర ప్రాంతంలో వరదలు, కొండ చరియలు విరిగిపడ్డ కారణంగా 84 గృహ సముదాయాలు, 16 వంతెనలు దెబ్బతిన్నాయి. 28 మంది మరణించగా నలుగురి ఆచూకీ తెలియాల్సి ఉంది. నిన్న రాత్రి నుంచి వచ్చిన వరదల కారణంగా అనేక ప్రాంతాల్లో రోడ్లమీద మట్టి పేరుకుని పోవడంతో భారీ యంత్రాలతో మట్టిని తొలగించే పని చేపట్టారు. అఫ్గనిస్తాన్ లోని వివిధ ప్రాంతాలలో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా 315 మంది మరణించగా, 1600 మంది గాయపడ్డారు వేల గృహాలు నేలమట్టమయ్యాయి. పశుసంపదకు భారీ నష్టం వాటిల్లింది. వరదల నేపథ్యంలో ఆఫ్ఘనిస్తాన్ లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ఇది మానవతా సంక్షోభమని అంటూ సహాయ సంస్థలు దేశంలో తీవ్రమైన కొరతలు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. భారీ వర్షాల కారణంగా నదులు ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామాల్లోకి మట్టి పేరుకుందని ఆఫ్ఘనిస్తాన్ అధికారులు తెలియజేశారు. బ్రెజిల్ లో కురిసిన భారీ వర్షాల కారణంగా దక్షిణ బ్రెజిల్ ప్రాంతం నీట మునిగింది. వర్షాల కారణంగా ఇప్పటివరకు 136 మంది మరణించగా 86 మంది గాయపడ్డారు 125 మంది ఆచూకీ తెలియాల్సి ఉందని బ్రెజిల్ పౌరరక్షణ సంస్థ తెలిపింది. 20 లక్షల మందికి పైగా వరదల వల్ల ప్రభావితం కాగా ఐదున్నర లక్షల మంది తమ ఇళ్ళు విడిచి పారిపోయారు. 81,000 మంది తాత్కాలిక శిబిరాల్లో తల దాచుకుంటున్నారు

MOUNTAINEERING: అతి ఎక్కువసార్లు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి నేపాల్ కు చెందిన పర్వతారోహకుడు కామిరి రీటా షెర్పా ఈరోజు చరిత్ర

సృష్టించారు. 29వ సారి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి గతంలో తానే స్థాపించిన రికార్డుని ఆయన బద్దలు చేశారు. 54 సంవత్సరాల ప్రముఖ పర్వతారోహకుడైన షెర్పా ఈ ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 7:30కు 8849 మీటర్లు ఎత్తైన శిఖరానికి చేరుకున్నారని నేపాల్ పర్యాటక పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలియచేసింది . ఆయన వెంట మరొక 19 మంది పర్వతారోహకులు ఉన్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

IPL Cricket: IPL క్రికెట్ లో భాగంగా మరికాసేపట్లో బెంగళూరు M. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడనుంది. అంతకుముందు చెన్నైలోని M.A చిదంబరం స్టేడియంలో ఈ మధ్యాహ్నం మొదలైన మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 141 పరుగుల లక్ష్యాన్ని చెన్నై సూపర్ కింగ్స్ ముందు ఉంచింది. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ నాలుగవ స్థానం చేరుకోవాలంటే 12 పాయింట్లతో మిగిలిన రెండు మ్యాచ్లు గెలిచి 0.491 రన్ రేట్ సాధించాల్సి ఉంది.

## EVE LS - FOURTH PHASE

The stage is set for the fourth phase of polling for the 2024 Lok Sabha elections tomorrow. Voting will be held in 96 Lok Sabha seats spread over nine states and a Union Territory. 25 seats of Andhra Pradesh, 17 seats of Telangana, 13 seats of Uttar Pradesh, 11 seats of Maharashtra, eight seats each of Madhya Pradesh and West Bengal, 5 seats of Bihar, four seats each of Jharkhand and Odisha along with one seat of Union Territory of Jammu and Kashmir will go to polls. Election Commission has said

that a total of one thousand 717 candidates are in the fray for the fourth phase of Lok Sabha elections.

The voting for single phase Assembly polls in Andhra Pradesh for 175 seats and 28 Legislative Assembly seats of Odisha are also going to polls in this phase.

Over 19 lakh Polling officials will be deployed across one lakh 92 thousand polling stations. The voting will begin at 7 AM and end at 6 PM. The commission said, polling time in certain assembly segments of 17 Parliamentary Constituencies of Telangana was increased by the Commission to increase voters' participation.

As per India Meteorological Department forecast, the Parliamentary Constituencies going for polls in this phase are likely to experience normal to below normal temperatures and there will be no heat wave like condition in these areas. However, for the convenience of voters, the Election Commission has made meticulous arrangements at all polling stations. This includes water, shed, toilets, ramps, volunteers, wheelchairs, and electricity to ensure that every voter, including elderly and persons with disabilities, can cast their vote with ease. So far, the polling has concluded smoothly and peacefully for 283 Parliamentary Constituencies and 20 States and Union Territories till phase three of the General Elections 2024.

**UP SP LIST**

In Uttar Pradesh, Samajwadi Party has released another list of party candidates for the seventh and last phase of general elections. Party has fielded Ramesh Bind from Mirzapur. Earlier, SP had given ticket to Rajendra Bind from Mirzapur seat, but when BJP MP from Bhadohi Ramesh Bind joined Samajwadi Party, Akhilesh gave ticket to him. Now Ramesh Bind will face NDA's ally Anupriya Patel of Apna Dal. Apart from this, SP has given ticket to Chhotalal Kharwar from Robertsganj seat of Sonbhadra district.

Both seats have been given to Apna Dal by BJP under the alliance and election will be held here on 1st June.<>

**EVE WB-PM PUBLIC MEETINGS:**

The budget for the ST community has been increased many fold than the previous Congress government. Students from ST community have also being provided with scholarships. Senior BJP leader and Prime Minister Narendra Modi had said this at Parshura of Hooghly in support of party's Arambagh Lok Sabha constituency candidate today. Mr. Modi said Bengal is a land of Iswar Chandra Vidyasagar but today under the rule of Trinamool Congress education system has broken down here. Teachers recruitment scam in this state has maligned the reputation of West Bengal, he said. Dr. Bidhan Chandra Roy belonged to this state but today medical infrastructure in West Bengal has dwindled, Mr. Modi added. Mr. Modi will address another public meeting in Howrah. Earlier he also held two public meetings at Jagatdal of Barrackpore Lok Sabha constituency and Chinshura of Hooghly Lok Sabha constituency.

**PM - INTERVIEW**

Prime Minister and Senior BJP leader Narendra Modi said that in the last ten years his government has focused on empowering the poor and creating opportunities for them to thrive. In an interview to an English daily, Mr Modi said, India has shown the world that true progress is about empowering every citizen and giving them the tools they need to succeed. He said, in the last ten years, 25 crore people have come out of poverty.

Mr Modi said, India's unemployment rate is the lowest in the world. He added that crores of people have used the benefits of Mudra loans to start their business for the first time. He said, his government kept the average inflation at its lowest in one decade. Mr Modi said, today, his government has built a strong economy that will serve as the base for India’s next 25 years.

**ADD PM INTERVIEW**

In another interview to a newspaper, Prime Minister Narendra Modi highlighted that his government has embarked on a dual mission to empower the poor by fulfilling their basic needs and revitalising the economy of the country through comprehensive reforms. He also emphasized that the country's rising importance in the post-Covid world has instilled a newfound confidence in people that this is India's time.

Mr Modi said that after getting a clear majority in this election his government will make efforts to achieve the Viksit Bharat goal. He said, BJP has already prepared a plan for the next five years and action items for the first 100 days of the new government. He said his government will work 24X7 for 2047 and devote every moment of time to ensure that the people of the country are able to fulfil their aspirations.

**ISRAEL-GAZA**

Israeli forces have issued fresh evacuation orders in Rafah as they prepare to expand their attacks on the southern Gaza city. The move has sparked a backlash from international groups. The Israeli military ordered people in central Rafah and other areas to evacuate on Saturday. It had earlier issued a notice calling on civilians in eastern Rafah to leave the city, where more than one million individuals are sheltering. The military said about 300,000 people had fled so far.

The head of the United Nations refugee agency for Palestinians reacted sharply to the latest move. United Nations Relief Works Agency Commissioner-General Philippe Lazzarini wrote in a social media post that since the war began, people in the Gaza Strip have desperately sought safety, but they never found it. He added that there is no safe place in Gaza.

European Council President Charles Michel said on social media, evacuation orders for civilians trapped in Rafah to unsafe zones are unacceptable. He called on Israel to respect international humanitarian law and urged the country not to carry out a ground operation in Rafah. Gaza health authorities announced on Saturday that 34,971 people have been killed in the enclave so far since the Israel-Hamas conflict began.<><>

**EVE. INDONESIA, AFGHANISTAN, BRAZIL FLOODS**

Heavy rain brought floods and landslides to Indonesia's province of West Sumatra, killing at least 28, with four still missing, authorities said on Sunday. The national disaster management agency said in a statement that flooding since Saturday night had brought mud to the Tanah Datar regency, affecting five sub-districts. The agency said its latest assessment showed 84 housing units and 16 bridges were affected by the disaster, adding that heavy equipment had been deployed to speed up the clearing of road access.

In Afghanistan, nearly 315 people were killed and more than 1,600 others injured in devastating flash floods that ripped through multiple provinces in the country on Friday, with authorities declaring a state of emergency. Described the devastating floods as a major humanitarian emergency, aid agencies have warned of widening havoc. Afghan authorities have reported several people missing after heavy rains on Friday that sent roaring rivers of water and mud crashing through villages and across agricultural land in several provinces, causing damage to healthcare facilities and vital infrastructure besides wiping out thousands of homes and livestock.

In Brazil too, rain continued to soak waterlogged southern Brazil on Saturday, bringing fresh misery to victims of flooding that has killed 136 people so far. The civil defence agency said, heavy rains last week caused rivers in the agricultural state to

overflow, leaving 806 injured and 125 missing in addition to those killed.

Of the more than two million people affected by the flooding, more than 537,000 have been forced from their homes with 81,000 in shelters. More than 92,000 homes were damaged or destroyed by the floods, according to the National Confederation of Municipalities. United Nations experts and the Brazilian government blame climate change and the El Nino weather phenomenon for the inundation. New downpours were expected to be heaviest between Sunday and Monday, and state authorities were warning of the risk of further rising waters and landslides.<><>

**EVE. IPL CRICKET**

In IPL Cricket, Rajasthan Royals were ________ for _________ in ________ overs against Chennai Super Kings at MA Chidambaram Stadium in Chennai when reports last came in.

Earlier, Rajasthan Captain Sanju Samson won the toss and elected to bat first. For fourth-placed CSK, it is important to win both their remaining matches as they have 12 points from as many games with a net run rate of 0.491.

In the second match of the day, Royal Challengers Bengaluru will face Delhi Capitals at M. Chinnaswamy Stadium in Bengaluru at 7.30 this evening.

Yesterday, Kolkata Knight Riders defeated Mumbai Indians by 18 runs in Kolkata and sealed a playoffs berth in a rain-curtailed match.<><>